

# అభ్యంతరాలుంటే సవరించుకోవచ్చు

2

ఏలాంటి తప్పులు దొర్లొద్దు: కలెక్టర్ బి.చంద్రశేఖర్




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 07 | జనవరి | 2026 | పేజీలు: 08






# యూరియా ఇబ్బందులు తలెత్తొద్దు

## కలెక్టర్ చంద్రశేఖర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** యూరియా సరఫరా పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఉన్న తుంగపహాడ్ మార్కెట్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణంలో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఎరువుల విక్రయాలు ఆన్లైన్లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని ..మిగతా 2లో

---

ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్నింటిని

## క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై ..మిగతా 2లో

---

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల కీలకపాత్ర

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులకు కీలకపాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజతో ..మిగతా 2లో

## ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం



**మొదటి పేజీ తరువాయి...**

మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ లో 144,భూత్పూర్ మున్సిపాలిటీలో 88,దేవరకద్ర మున్సిపాలిటీ లో 9 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై అభ్యంతరాలు ఉన్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని,అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు.

అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని,ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు అందచేయాలని కోరారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల కీలకపాత్ర



**మొదటి పేజీ తరువాయి...**

కలిసి 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. పారిశుధ్య నిర్వహణ గ్రామాలలో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు ప్రజలకు మెరుగైన వసతుల కల్పన ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు ఉంటాయని ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలుంటే సవరించుకోవచ్చు

### ఏలాంటి తప్పులు దొర్లొద్దు
### కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు

జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.

మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై 825 అభ్యంతరాలు వచ్చాయని, ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై ఎక్కువగా అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అయన తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని,అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్ వై.అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు .



వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రకటించే ముందే వార్డు హద్దులను నిర్ణయించాలని, కొత్తగా ఇంటి నంబర్లు వచ్చిన చోట ఓటరు జాబితాలో టాలీ కావడం లేదని, ఒక ఇంట్లో ఓట్లు వేరే వేరే వార్డులకు వెళ్లడం జరిగిందని, అలాగే డబుల్ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, అద్దె ఇళ్లల్లో ఉన్న వారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాంటివి తొలగించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 800 ఓట్లకు మించి ఎక్కువ ఓటర్లు ఉన్నచోట్ల అదే లొకాలిటీలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్టోబర్ 1, 2025 ఆధారంగా బిఎల్ఓ ల ద్వారా ఫామ్ 7,8 లో తీసుకున్న వివరాల ఆధారంగా ఓటర్ల అప్ డేషన్ ఉంటుందని తెలిపారు. నేషనల్ కాంగ్రెస్ నుండి నర్సింహారావు, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య ,బిజెపి నుండి లింగస్వామి, ఎంఐఎం నుండి మహమ్మద్ రజియుద్దిన్, టిడిపి నుండి రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం నుండి నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

# యూరియా ఇబ్బందులు తలెత్తొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తో రబీ వ్యవసాయ ప్రణాళికపై సమీక్షించారు. కాగా ఈ రబి సీజన్ కు సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు





సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని, గోదాంలో 10,000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3,000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ పై కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, ఇంచార్జి మిర్యాలగూడ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.సైదానాయక్ ఉన్నారు.

# గీతంను సందర్శించిన డీఏవీ విద్యార్థులు



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఐఐటీ హైదరాబాదు ప్రాంగణంలోని డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ఒక ఆసక్తికరమైన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. వాస్తుశిల్పం,డిజైన్ ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానదాయన పరిచయాన్ని అందించింది. పాఠశాల విద్యా విజ్ఞాన కార్యక్రమాలలో భాగంగా, డీఏవీలోని 10, 11, 12 తరగతులకు చెందిన 58 మంది విద్యార్థులు,మరో ముగ్గురు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా,పలు ముఖాముఖి కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి గీతంలోని విద్యా వాతావరణం,సృజనాత్మక సంస్కృతిని వెల్లడించాయి.స్టూడియో ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన,అంతర్ విభాగ విధానాలతో సహ ఆర్కిటెక్చరల్ విద్య యొక్క ప్రధాన అంశాలను ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థి రాయబారులు పరిచయం చేశారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.శ్రుతి గాల్వి నిర్వహించిన మందాల కార్యశాల ఈ పర్యటనకే తలమానికంగా నిలిచింది.లయబద్ధమైన సంగీతం నేపథ్యంలో స్టూడియో వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల విద్యార్థులను నమూనా తయారీ,కూర్పు,దృశ్య వ్యక్తీకరణను అన్వేషించేలా ప్రోత్సహించింది.అదే సమయంలో అవగాహన,సృజనాత్మక వాతావరణాన్ని కూడా పెంపొందించింది.అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్.స్నిగ్ధా రాయ్,ఆర్. శృతి గాల్వి,విద్యార్థి రాయబారులు మౌన్య,వేదాంశ్ ఫెయిత్,అరిత్ర తదితరులు డీఏవీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ లో కెరీర్ అవకాశాలు, ప్రాంగణ జీవితం,సమస్యల పరిష్కారంలో సృజనాత్మకత యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు.గీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, ముఖాముఖి సంభాషణలను డీఏవీ బృందం ప్రశంసించింది. ఆర్కిటెక్చర్,డిజైన్ లో కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి ఈ పర్యటన ప్రేరణను ఇచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు.

# భర్త వేధింపులు?

**న్యాయం కోరుతూ మధులత ఆవేదన**




**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలో మధులత అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తన భర్త రాములు నుండి ప్రాణహాని ఉందంటూ మీడియా ముందుకు వచ్చారు. కాశి పాక మధులత 2022 సంవత్సరంలో డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. భర్త మధనం రాములు కూడా ప్రభుత్వ(టీచర్ ) ఉద్యోగి కాగా, ప్రస్తుతం ఆర్మూర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ఇద్దరిదీ ప్రేమ వివాహం కాగా, కులాంతర వివాహమైనప్పటికీ పెద్దలను ఒప్పించి 20 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి 18 సంవత్సరాల కుమార్తె (డిగ్రీ చదువుతోంది) మరియు 14 సంవత్సరాల కుమారుడు (8వ తరగతి) ఉన్నారు.

అయితే, భర్త రాములు సికింద్రాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న సమయంలో చాట్ల సంధ్య అనే అమ్మాయి తో అనైతిక సంబంధం పెట్టుకున్నాడని మధులత ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా తనను శారీరకంగా, మానసికంగా తీవ్రంగా వేధిస్తున్నాడని తెలిపారు.

ఈ విషయమై పెద్దల సమక్షంలో పంచాయితీలు పెట్టించినా, పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇప్పించినా భర్త ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు తనను కొట్టడంతో పాటు తీవ్ర దెబ్బలు కూడా తగిలాయని చెప్పారు.

ఇటీవల ఆదివారం రోజున భర్త ఆ యువతితో కలిసి బంగారం, నగలు, డబ్బు,తో ఇంటి నుంచి పారిపోయాడని, అంతేకాకుండా "నిన్ను చంపేస్తా" అని మెసేజ్‌లు పంపుతూ ప్రాణహాని బెదిరింపులు చేస్తున్నాడని తెలిపారు. తన భార్య ఉండగానే మరో మహిళను పెళ్లి చేసుకోవడం హిందూ ధర్మానికీ, చట్టానికీ వ్యతిరేకమని మధులత పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు ఆర్మూర్ ప్రెస్ భవన్‌లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈమె తరపున భర్తకు సంబంధించిన కొందరు బంధువులు, అత్తమామలు కూడా మద్దతు తెలుపుతున్నప్పటికీ, రాములులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని అన్నారు.

"ప్రతిసారి నన్ను అవమానపరుస్తూ, కొట్టడం, తిట్టడం, మానసికంగా హింసించడం జరుగుతోంది. నవంబర్ 23 నుంచి వేధింపులు మరింత పెరిగాయి" అని కన్నీటితో విన్నవించారు.

ఆస్తులన్నీ భర్త పేరు మీదే ఉన్నప్పటికీ, తన సంపాదన మొత్తాన్ని కుటుంబ అవసరాల కోసం వాడుతున్నామని, ఇద్దరి పేర్లపై ఉన్న లోన్లను కూడా కలిసి చెల్లిస్తున్నామని తెలిపారు. భర్త మరో మహిళను వివాహం చేసుకుని తమ జీవితాలను నాశనం చేయడం బాధాకరమని అన్నారు.

మహిళా ఉద్యోగి అయిన తనకే గౌరవం, భద్రత లేకపోతే, సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తూ, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, చట్టపరమైన వ్యవస్థ తనకు అండగా నిలవాలని మధులత కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్లంపేట్ లో ఎల్లంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్ నాయకులనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చే?లన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్, మేడ్చల్ మండల మాజీ అధ్యక్షుడు రమణా రెడ్డి, ఎల్లం పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా ఉదయ్ శ్రవణ్




**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ (ఎన్‌సీఆర్‌సీ) తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా ఉదయ్ శ్రవణ్ నియమించారు.

ఎన్‌సీఆర్‌సీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు మంగళవారం ఉదయ్ శ్రవణ్ కు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ శ్రవణ్ మాట్లాడుతూ, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, మనస్సాక్షిగా నిర్వహిస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా, ఎన్‌సీఆర్‌సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా నియమితులైన ఉదయ్ శ్రవణ్ పలువురు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వైస్ చైర్మన్ మల్లేశ్వరరావు, సౌత్ ఇండియా చైర్మన్ రమేష్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర చాయ్ పర్సన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్‌ఎక్స లెన్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బంగారు పతకాలు ..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** కొండాపూర్ శ్రీ రామ్ నగర్ బ్రాంచి కి చెందిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జరిగిన ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో భాగంగా వారు బంగారు పతకాలను పొందారు. దీక్షిత కొమెరా,అద్వైత్ శ్రీయాన్ పప్పు, స్కంద భార్గవ్ చాటకొండ, వాణిశ్రీ నంద, అనిక చౌరాసియా, సి. హెచ్. ఆయాన్ష్, తేజల్ గుజ్జారి, సాన్వి శ్వేతాబ్, సాయి సాత్విక్ దంగేటి, వైష్ణవి గ్రంధి, చేతన్ ప్రజ్వల్, శ్రీరామ్ రెడ్డి గోలి, ఈ విద్యార్థులు బంగారు పథకాలు పొందినందుకు పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రిన్సిపల్ సుధా విద్యార్థిని,విద్యార్థులు మెరిట్ లో సాధించిన బంగారు పతకాల పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇలాగే ఇంకా అందరూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి వారి ప్రతిభను చాటాలని వారిని వెన్ను తట్టిప్రోత్సహించారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# లంకమల్లారం పంచాయతీలో ‘ప్రజా బాట’

## విద్యుత్ సమస్యలపై క్షేత్ర స్థాయి పరిశీలన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,అక్షిత ప్రతినిధి** మణుగూరు మండలం లంకమల్లారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పూనెం రమేష్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వీధుల్లో విద్యుత్ సౌకర్యాల లోపాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల మధ్య దూరం అధికంగా ఉండటంతో సర్వీస్ వైర్లు తెగిపడి ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి ఉందని గ్రామస్తులు వాపోయారు. ఒక ఇంటి మీదుగా మరో ఇంటికి విద్యుత్ సరఫరా సాగుతుండటంతో నూతన నిర్మాణాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు రోడ్డు పక్కన కాకుండా ఇళ్ల లోపల ఉండటంతో వీధులు చీకటిగా మారుతున్నాయని సర్పంచ్ అధికారులకు వివరించారు.విద్యుత్ అజస్ట్మెంట్ లోపాల కారణంగా వీధి దీపాలు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయని, తరచుగా కరెంట్ డ్రాప్-అవుట్ సమస్య ఎదురవుతోందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అవసరం లేని స్తంభాల తొలగింపు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త స్తంభాల ప్రతిష్టాపన చేయాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం సరిపోని చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా స్మశాన వాటిక మోటర్‌కు సోలార్ సిస్టమ్ ద్వారా విద్యుత్ సరఫరా కల్పించాలని, రైతులకు సాగునీటి అవసరాలకు నిరంతర విద్యుత్ అందేలా చూడాలని, అవసరమైతే అదనపు వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏఈ లారెన్స్, లైన్‌మాన్ శ్రీను, ఏఎల్ఎం సంపత్ కుమార్, అసిస్టెంట్ వర్కర్ విజయ్‌తో పాటు గ్రామస్తులు బొగ్గం సత్యం, కణితి సుబ్బారావు, గనిబోయిన సుధీర్, పూసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థాయిలో సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పూనెం రమేష్ భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ




**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు మండలం లోని బృందవన పురం, గోపాలపురం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లను జిల్లా విద్యాధికారి అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల కు నాణ్యమైన విద్యా, భోజనం అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కు ప్రత్యేక క్లాస్ లు నిర్వహించాలన్నారు. పాఠశాల లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అంతకు ముందు కేజీబీవీ పాఠశాలలో హాస్టల్ గదులను పరిశీలించారు.బృందావనపురంలోని భవిత సెంటర్ ను సందర్శించారు. అనంతరం మండల విద్యావనాల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని పాఠశాల లకు రిపోర్ట్స్ పంపి సకాలంలో సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు.ఆయన వెంట మండల విద్యాధికారి ఉపేందర్ రావు,సిఆర్పిలు రామారావు, గోవర్ధన్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ రెడ్డి, మెసెంజర్ అంజన్ లు ఉన్నారు.

## బాల ఉగ్ర నర్సింహా స్వామి ని దర్శించుకున్న సుదర్శన్ కుటుంబ సభ్యులు

### ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం అందజేత



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** సూర్యపేట జిల్లా కోదాడ మండలం యర్రవరం గ్రామంలో స్వయంభూగా వెలసిన బాల ఉగ్రనర్సింహాస్వామి క్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎల్లంపేట్ మున్సిపల్ రాజబొల్లారం గ్రామానికి చెందిన మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. అలాంటి పుణ్యక్షేత్రమైన బాల ఉగ్రనర్సింహా స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నానని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గుడి నిర్మాణంలో తన వంతు సహాయంగా రూ.100000 లక్ష అందజేయడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా పండు స్వామి నిర్మిస్తున్న మఠం కు 15 వేల విరాళం అందజేయజం జరిగిందన్నారు. శాక్షాత్తు వైకుంఠం నుండి వచ్చిన ఇక్కడ వెలిసాడని చెప్పారు. ప్రసిద్ధ పుణ్య క్షేచ్రంగా పూజలందుకుంటున్న యర్రవరం లో వెలసిన బాల ఉగ్ర నర్సింహాస్వామి ఓ బాలుడి రూపంలో వచ్చి నీను బాల ఉగ్ర నర్సింహాస్వామి అని చెప్పి చెరువుకట్ట వద్ద దుళ్లగుట్టను తొవ్వితే ఆనవాలు కనిపిస్తాయని చెప్పి తవ్వితే స్వామివారు ప్రత్యక్షమయ్యారు. కళ్లముందు జరిగే సంఘటనలు చూసి ప్రజలకు నృమ్మకం కలిగించారని తెలిపారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటున్నారని, కోరిన కోరికలు నెరవేర్చే స్వామి గా భక్తులు నమ్ముతారన్నారు. అలాంటి ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ను దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాంటి పుణ్యక్షేత్రాన్ని ప్రతిఒక్కరు దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ ఎన్నిక



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్‌పిఆర్‌డి ఇండియా ) మేడ్చల్-మల్కాజిగిరి దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సు శామీర్‌పేట్ లో మంగళవారం జరిగింది. త్వరలో జరగనున్న మున్సిపాల్ ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని, దివ్యాంగుల శాఖ మంత్రి అండ్లూరి లక్షణ్ కుమార్ చెప్పిన విదంగా దివ్యాంగుల పింఛన్ 4 వేల రూపాయలనుండి 6 వేల రూపాలకు పెంచాలని, అర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించెవిధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని సదస్సు తీర్మాణం చేసింది. అనంతరం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్‌పిఆర్‌డి ఇండియా ) నూతన జిల్లా కమిటిని 28 మందితో ఎన్నుకోవడం జరిగింది. మేడ్చల్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడిగా మందల గంగారెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికకాగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామిలేటి ధనరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ చంద్రయ్యలు ఎన్నికకావడం జరిగింది. వీరికి ముఖ్యఅథిథులుగా హాజరైన సంఘం జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, జిల్లా ఇంచార్జ్ దామేర రాజేందర్ ల చేతుల మీదుగా నియమక పత్రాలు అందించడం జరిగింది. అనంతరం ఎన్‌పిఆర్‌డి ఇండియా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మందల గంగారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామిలేటి ధనరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ చంద్రయ్యలతో పాటు సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మను చౌదరి మార్యదపూర్వకంగా కలిశారు. నూతన కమిటికి కలెక్టర్ మనూ చౌదరి శుభాకాంక్షలు తెలయచేసి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మందల గంగారెడ్డిని శాలువతో సన్మానించి అభినంధనలు తెలయచేశారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు.

## మహేశ్వరం సీఐ. వెంకటేశ్వర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ




**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, కల్వకొల్ గ్రామంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బక్కని లక్ష్మమ్మ, బక్కని రవి మాదిగ ఈ రోజు మహేశ్వరం సీఐ. వెంకటేశ్వర్లు, ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా గ్రామంలో తలెత్తే సమస్యలను కేసుల వరకు తీసుకెళ్లకుండా, పరస్పర అవగాహనతో శాంతియుతంగా పరిష్కరించుకునే విధంగా పోలీస్ శాఖ సహకారం అందించాలని సీఐ ని విజ్ఞప్తి చేశారు. స్పందించిన సీఐ వెంకటేశ్వర్లు, గ్రామ శాంతి, సౌహార్దం, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఎర్ర భాను ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అరడి రమేష్ యాదవ్, గుర్రంపల్లి మల్లేష్ యాదవ్, కాంటిస్టెంట్ వార్డు సభ్యులు బక్కని రాజు, కొండని కుమార్, పెంజర్ల భాస్కర్ పాల్గొన్నారు. అలాగే యూత్ సభ్యులు బడుసు ప్రవీణ్, పెంజర్ల రాజ్ కుమార్, అరవింద్, బక్కని అశోక్, మహేష్, కొండని బన్నీ, గట్టుపల్లి సింహాద్రి, బండి రాఘవేంద్ర, శ్రీను, భరత్ గౌడ్, ఎర్ర నవీన్, ఆశపల్లి సాకేత్, లోకేష్, బక్కని రవీందర్, బడుసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పోరేషన్‌గా నీలగిరి..

**నల్గొండ టౌన్ అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా కేంద్రం ప్రజలకు శుభవార్త అందించింది. నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పోరేషన్ అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన అమెండ్మెంట్ బిల్లుకు మంగళవారం రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. నల్లగొండ మున్సిపాలిటీ కార్పోరేషన్ గా అప్ గ్రేడ్ చేసేందుకు అవసర మున్న అన్ని అర్హతలు ఉన్నందున అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ఆమెకు మున్సిపాలిటీ కార్పొరేషన్ లో ప్రమోట్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో నల్లగొండ అధికార పార్టీ నాయకులతో పాటు ప్రజల్లో కూడా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా యి. ఈ విషయంలో ఇప్పటికే పూర్తిస్థాయి ధీమాతో నల్లగొండ మున్సిపాలిటీ కథాకమామిషు ఇలా. ప్రస్తుతం నల్లగొండ జిల్లా కేంద్రలో 48 వార్డులు ఉండగా మరో రెండు వార్డులు పెరిగితే కార్పోరేషన్ గా మారిపోవడం సహజమైన నిబంధన అని తెలిసిందే. నల్లగొండను కూడా కార్పోరేషన్ స్థాయి పెంచేందుకు జనాభా లెక్కలు, వార్డుల్లో ఓటర్ల వివరాలను పరిగణలోకి తీసుకొని ఆ మేరకు





ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది. కాగా నల్లగొండ పట్టణ జనాభా సుమారు 2.50 లక్షల వరకు ఉనీటుందన్న అంచనాతో గత మున్సిపల్ ఎన్నికల్లో శివారు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసినందున వార్డుల సంఖ్య 48 కి పెరిగిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం విలీన ప్రతిపాధన లేకుండా జనాభా ఆధారంగా ఓటర్లు సంఖ్యను పరిగణలోకి తీసుకుని వార్డులను పెంచారు. అధికారిక సమాచారం మేరకు వార్డుల్లో ఉన్న ఓటర్లలో పదిశాతం పెం చడం లేదంటే తగ్గించడం అనవాయితీగా రావడం పదిశాతం ఓటర్లతో కలిపి కొత్త వార్డులు ఏర్పాటు చేయడం కూడా చకచక జరిగిపోయాయి. నల్లగొండకు ఇక మేయర్ నల్లగొండ మున్సిపాలిటీ 1941లో ఏర్పాటై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం ప్రకారం ఆ తర్వాత 1955లో గ్రేడ్ వన్ మున్సిపాలిటీ జాబితాలో చేరింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు సమీపనీలో 100 కిమీ దూరంలో ఉన్న నల్లగొండ పట్టణం జాతీయ, రాష్ట్ర రహదారుల సమాహారంగా కొనసాగుతోంది. నల్లగొండకు మహర్దశ. నల్లగొండ మున్సిపాలిటీ కార్పోరేషన్ స్థా యికి అప్ గ్రేడ్ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు భారీ ఎత్తున సమకూరుతాయి. భూముల ధరలు పెరుగుతాయి, ఇంటి అద్దెలు, మున్సిపల్ ట్యాక్స్ ధరలు పెరు గడంతో పాటు నల్లగొండ జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల హెచ్ఎస్ఏ పె రుగుతుంది. సిటీ కాంపెన్సేషన్ అలవెన్స్ పెరుగు తుంది. విశాలమైన రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఇప్పటి కే బైపా స్ రోడ్డు నిర్మాణం, లతీఫ్ సాహెబ్ గుట్టమీదకు ఘాట్ రోడ్డు నిర్మాణంతో పట్టణ రూపురేఖలు మారిపోతుండగా, కార్పోరేషన్ స్థాయికి పెరిగితే పట్టణంలో మరిన్ని మౌలికవసతులతో పట్టణం రూపుదిద్దుకోనుంది.

# జనవరి 10 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు ఫకీర్ దూదేకులు జనవరి 10 లోపు ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక



ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు విడాకులు పొందిన వారు అనాధలు అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలుసహాయం రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్ దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్పంచ్ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలు పంపిణీ

**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి మండలంలో గల రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ఆధ్వర్యంలలో 2వ వార్డులో శ్రమదాన కార్యక్రమం మరియు స్కూల్ ఆవరణలో కిచెన్ గార్డెన్ చేయడానికి మట్టిని చదును చేయడం జరిగింది. మరియు గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో మన స్కూలు ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దామని



చెప్పడం జరిగింది. గ్రామంలోని యువకులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్,వార్డు సభ్యులు రాధిక, మల్లేశం,మంజుల,లక్ష్మి,శ్రీకాంత్, పరశు రాములు,మరియు స్కూల్ టీచర్స్,సుప్రియ,రమేష్,గ్రామ సిఏ నీరజ,ప్రజలుమహిపాల్, సంతోష్, లక్ష్మి, చంద్రమ్మ, బాలమణి, భాగ్యలక్ష్మి, గ్రామసిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన వజ్రేష్ యాదవ్



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** అపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వారికి అండగా ఉంటుందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఇటీవల ఎల్లంపేట్ మున్సిపల్ డబిల్ పూర్ గ్రామానికి చెందిన ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఓబీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మృతి చెందాడు. ఈ మేరకు శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని మంగళవారం వజ్రేష్ యాదవ్ పరమార్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో కార్యకర్తకు అండగా.....

**పైడి రాకేష్ రెడ్డి ట్రస్ట్?**



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ సీనియర్ కార్యకర్త ప్రసాద నాయుడుకు ఆర్థిక సాయం

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న బీజేపీ సీనియర్ కార్యకర్త ప్రసాద నాయుడుకు ఎమ్మెల్యే కూతురు పైడి రాకేష్ రెడ్డి ట్రస్ట్ ద్వారా ఈరోజు ఆర్థిక సాయం అందజేశారు. చికిత్స ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే ట్రస్ట్ మానవతా దృక్పథంతో స్పందించి సహాయం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆపదలో ఉన్న కార్యకర్తలందరికీ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కి, అలాగే అమ్మలాంటి అక్కగా కార్యకర్తలకు నిరంతరం తోడుగా ఉంటున్న సుచరిత అక్క కి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్, డాక్టర్ అరుణ్ పాల్గొని బాధిత కార్యకర్తను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కార్యకర్తలకు అందుతున్న ఈ సహాయం పార్టీ సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని కార్యకర్తలు ఆకాంక్షించారు.

## భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..




**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని వివేకానంద సేవా సంఘం వారు నిర్వహిస్తున్న ఓం సాయి వృద్ధాశ్రమం లో ని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ళు ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఆర్మూర్ పోలీసుల ఉక్కుపాదం?

**10 మందిపై చర్యలు, ?**

**90 వేల జరిమానా, ఒకరికి 7 రోజుల జైలు శిక్ష**



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 06-01-2026 న ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని

కోర్టులో హాజరు పరచగా, జేఎఫ్‌సీఎం ఆర్మూర్ మేజిస్ట్రేట్ భవ్య శ్రీ కేసులను విచారించి శిక్షలు విధించారు.

కోర్టు ఆదేశాల మేరకు 9 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.90,000 జరిమానా, మరో వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష విధించారు.

ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. మైనర్లకు వాహనాలు అప్పగించకూడదని, అలా చేసినట్లయితే వాహనాలను సీజ్ చేసి సంబంధిత కోర్టుకు సమర్పిస్తామని స్పష్టం చేశారు. మోటార్ వెహికల్ నూతన చట్టం ప్రకారం వాహన యజమానులు, తల్లిదండ్రులకు భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధించే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వాహనదారు బాధ్యతగా వ్యవహరించాలని ఆర్మూర్ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. సత్యనారాయణ సూచించారు.

# పదవిని కాపాడుకునేందుకు ఢిల్లీకి కప్పం

**దోచుకోవడంలో ఎవరికివారే సిద్ధహస్తులు**

**కేసీఆర్ దొరను మించిన నిజాం రాజులా మారిన రేవంత్ రెడ్డి**

**కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారు**

**రాష్ట్రం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వాళ్ళకేమో ఆకలి చావులా..?**

**రేవంత్ రెడ్డి నీ వైఖరి అంతా సీల్డ్ కవర్ లో డిల్లీ అధిష్టానానికి చేరింది**

**ఇకనైనా ఉద్యమకారుల కుటుంబాలకు ఒక ప్రకట చెయ్**

**నీ భరతం పట్టేందుకే పొలిటిక జేఏసీ**

**తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ సెక్రెటరీ జనరల్ బత్తుల సోమయ్య**








**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ జేఏసీ యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి దానికి నిధులు కేటాయించి అమరవీరుల తల్లితండ్రులకు ఉద్యమకారులకు నెలకి రూ.25వేల పెన్షన్ 250 గజాల ఇళ్ల స్థలం హెల్త్ కార్డు రవాణా సౌకర్యం కోసం పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పొలిటికల్ జేఏసీ సెక్రెటరీ జనరల్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ కేసిఆర్ దొరను మించిన దోపిడి రాజ్యం నిజాంను మించిన నైజాం.ముఖ్యమంత్రి పదవి కోసం ఢిల్లీకి కప్పం కడుతున్న రేవంత్ రెడ్డి గతంలో కంటే మరింత ఊబిలోకి తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాజకీయ రాబందుల చెరలో కొరివి మంటలతో అల్లాడుతుందనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజకీయ స్వార్థపరుల చేతుల్లో చిక్కి శల్యమైపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత పది ఏళ్ల కాలములో కేసిఆర్ అండ్ కంపెనీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోదింపి ప్రజా ధనం గంగపాలు చేసి తమ కుంచాలు నింపుకుందని తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు కంకణం కట్టుకుని కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కిస్తే ఈ రెండేళ్లలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాలు తెలంగాణను మరింత అప్పుల ఒబిలోకి నెట్టి పతన వ్యవస్థకు చేర్చిందని అన్నారు. నిన్నుకూడా గద్దె దించే రోజు ఎంతో దూరంలో లేదని అర్థమవుతుందని అన్నారు. మేధావులు, ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు భవిష్యత్తు తరాల కోసం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పదవిలోకి రాకముందు పేజీలకు పేజీలు వాగ్దానాలు ఇచ్చి పీఠం ఎక్కగానే ప్రజల సంక్షేమం ఊసే ఎత్తకుండా తన పదవిని కాపాడుకునేందుకు తెలంగాణను ఢిల్లీ పెత్తందారులకు ఆంధ్ర కాంట్రాక్టర్లకు తాకట్టు పెట్టి సూట్ వేసుకొని సూట్ కేసులు మోసే డ్యూటీ చేయటం సిగ్గు సేటు అని విమర్శించారు.పదవి రాగానే అహంకారం నెత్తికెక్కించుకొని ఇటు ప్రతిపక్షాలను ప్రజా సంఘాలను విద్యార్థి కార్మిక కర్షక సంఘాలను ఉద్యమ సంఘాలను ఈసమంత కూడా లెక్కచేయకుండా ప్రవర్తించటం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనం అని అన్నారు.కేసిఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టటమే సరిపోతుందని నన్ను కోసిన పైసలు వెళ్ళవని విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ సంక్షేమ పథకాలకు డబ్బులు లేవు అంటూనే ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ గా మారుస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయటానికి డబ్బులు లేవని, కొత్త పెన్షన్లకు డబ్బులు లేవని ఉద్యమకారుల అమరవీరుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటానికి డబ్బుల్లేవు రైతు సంక్షేమానికి డబ్బులు లేవు కానీ మూసి ప్రక్షాళనకు ఫీచర్ సిటీ నిర్మాణానికి అందాల పోటీలకు ఫుట్ బాల్ ప్లేయర్స్ కి లక్షల కోట్లు ఖర్చు పెట్టటానికి ఎక్కడి నుంచి తెస్తున్నావనీ ప్రశ్నించారు.అటు చంద్రబాబు ఇటు నరేంద్ర మోడీతో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రకు తెర లేపుతున్న అనటంలో సందేహం లేదనీ అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ అడిగిన వారిని లాగుల్లో తొండలు ఇడుస్తా గుడ్లు పీకేస్తా పేగులు మెడలో వేసుకుంటా తోలు తీస్తా అంటూ సీఎం పదవిని కించపరుస్తూ ప్రతిపక్షాలను బెదిరిస్తున్నావనీ అన్నారు. ఉద్యమకారుల ఉద్యమాన్ని పక్క దారి పట్టించటం కోసం ఆంధ్ర వాళ్ళ విగ్రహాలు పెట్టటానికి ఉద్యమకారుల్ని అరెస్టు చేసి తెలంగాణ ప్రజల మనోభావాలను ఇబ్బంటిస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా వచ్చిన మీనాక్షి నటరాజన్ కు నీ కుట్ర బుద్ధిని నీ చీకటి ఒప్పందాల గురించి ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజానికి నువ్వు చేస్తున్న ద్రోహం గురించి వివరంగా తెలియచేయటం జరిగిందని ఆమె ఢిల్లీకి పూసకొచ్చినట్టుగా మీ ఐ కమాండ్ కి తెలియచేయటం జరుగుతుందనీ అన్నారు. ఇకనైనా ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాల భద్రత కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియంతల పాలన కారణంగా ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు కలిసి పొలిటికల్ జేఏసీ గా ఏర్పడే పరిస్థితి వచ్చిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు తోడేటి శంకర్ గౌడ్ అనంతుల మధు కాయితి జానకి రెడ్డి ఎస్.కె రషీద్, మంజుష పాలకుర్తి కృష్ణ, తునికిపాటి చారి అంగిడి బిక్షం కుక్క సత్యం అంబాల రామారావు ఉల్లోజు వెంకన్న జంపాని అంజయ్య కూరపాటి కృష్ణమూర్తి బిక్షమాచారి బోయినపల్లి రామనాథం ఎస్.కె అఫ్జల్, మిాగడ రామారావు గుమ్మ సీతమ్మ, జయమ్మ, వడిత్యా రాజేష్ నాయక్ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు తోడేటి శంకర్ గౌడ్ ఆనంతుల మధు జానకి రెడ్డి ఎల్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో తన మేజిక్‌తో అలరిస్తున్న జాదూగర్ సికందర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** అంతర్జాతీయ జాతీయ మెజీషియన్ జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో నూతన సంవత్సరం ప్రారంభం నుండి ఖమ్మం ప్రజలకు అలరిస్తోంది. హాస్యం వినోదం విజ్ఞానం ఉత్కంఠం తో రోజుకు రెండు ఆదివారం 3 షోలతో జాదూగర్ సికందర్ మేజిక్ మంత్ర ముగ్ద లు గా తీర్చి దిద్దు తోంది. మొత్తం 72 అంశాలపై సాగే



ప్రదర్శన అందరినీ కట్టిపడిస్తోంతోంది. సమ్మోహనః ట్రిక్ తో పాటు ఒక స్త్రీ తల వేరు చేసి మళ్ళీ అతికించడం మూసి ఉంచినా ఒక చిన్న పెట్టేనుండి అదృశ్యంమై ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్ష మవ్వడం వంటి ట్రిక్కులు సంభ్రమాచార్యులకు గురిచేస్తుంది. ఈనెల 18వ తేదీ వరకు జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో ఖమ్మం ప్రజలకు అందుబాటులో ఉండనున్నది. ఈ మేరకు మ్యాజిక్ షో ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవాలను

# జయప్రదం చేయాలి



### చల్ల శ్రీలత రెడ్డి బీజేపి జిల్లా అధ్యక్షులు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవాల జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి అన్నారు.మంగళవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు క్రీడలు ఆరోగ్యవంతమైన శక్తివంతమైన జీవనశైలికీ కీలకంగా ఉంటాయని ప్రజారోగ్యంతో పాటు క్రీడలు సమాజం పట్ల బాధ్యతగా ఉంటుందని అన్నారు. క్రీడల అభివృద్ధికీ కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా పార్లమెంటు స్థాయిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ స్థాయిలో నిర్వహించే క్రీడోత్సవాలలో కోకో మహిళల కోసం ఉద్దేశించిందని తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను సమీకరించాలని కోరారు. మున్సిపాలిటీలలో రాబోయే ఎన్నికలలో సూర్యాపేట జిల్లాలో ఉండబడినటువంటి అన్ని మునిసిపాలిటీలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందని చెప్పారు. అధికారులు రూపొందించిన ఓటర్ లిస్ట్ లో అంత తప్పులు తడక ఉందని ఒకే ఇంట్లో అనేకమంది ఓటర్లు ఉంటున్నారని అనేక మంది చనిపోయిన వ్యక్తుల పేర్లు ఇంతవరకు తొలగించలేదని ఒక వార్డులో ఉన్న ఓటు మరో వార్డులో కూడా ఉంటుందని అంతా తప్పుడు ఓటర్ లిస్ట్ తయారుచేసి ప్రజల మీదికి వదిలారని వెంటనే దాని మీద సమగ్ర విచారణ జరిపించి అవసరం లేని ఓటర్లను తొలగించాలని కోరారు. బిజెపి తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి శ్రీ కడియం రామచంద్రయ్య గారు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో జరుగుతున్న ఈ క్రీడల్ని అందరూ కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు మనిషి యొక్క శారీరక దారుధ్యానికి ఆరోగ్యానికి ఉపయోగంగా ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్మథ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దోసకాయల పణి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి, మాతంగి వెంకన్న, జిల్లా మీడియా కన్వీనర్ దీనదయాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్, మండల అధ్యక్షులు వేల్పుల బంగారు , కుర శంకర్, మేకల శ్రీనివాసరెడ్డి, వడ్డానం కిరణ్, కుంభం కరుణాకర్, గూదే మధుసూదన్, తోట వినోద్, ,మూల వెంకట్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, మున్సిపాలిటీ ప్రదాన కార్యదర్శి కొండా సోమయ్య, గిరిజన మోర్చా నాయకులు దారావత్ సంతోష్, మాలోత్ సంక్రు నాయక్, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, సత్య నారాయణ, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కీర్తి వెంకన్న, చావ్వ సురేష్, వీరభద్రం సుంకర లింగయ్య,
బింగి రమేష్, వాణిజ్య సెల్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకన్న, రమేష్, దేశగాని నర్సయ్య, వీరబ్రహ్మ చారి,ఎల్లా చారి, చింటూ, యువమోర్చ వేల్పుల శ్రీనివాస్, హరీష్
తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌కు ఎస్ బి ఐ చేయూత..



**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి బాచుపల్లి సెక్టర్, మల్లంపేట్ రెండవ అంగన్వాడి సెంటర్లో ఎస్ బి ఐ పాన్ ఇండియా చేయూతను అందించింది, సి ఎస్ ఆర్ నిధుల క్రింద అంగన్వాడి కేంద్రానికి నిధులు అందించారు అందులో భాగంగా, టీవీ రైస్ కుక్కర్ వాటర్ ఫిల్టర్ స్టడీ మెటీరియల్ ఆట సామాగ్రి తదితర అంగన్వాడి సెంటర్ కు సంబంధించిన వస్తువులను అందజేశారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్, జి అండాలు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు ఎస్ బి ఐ సి,ఎస్,ఆర్ నిధుల ద్వారా చేయూత అందించినందుకు ముందుకు,రావడం అభినంది నియమని అన్నారు సిఎంఆర్ నిధుల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అవసరమైన వస్తువులను అందించినందుకు వారికి ప్రత్యేకంగా, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో,ఎస్ బి ఐ మల్లంపేట్ బ్రాంచ్ మేనేజర్ మనోహర్. హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి. పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 10న చలో సూర్యాపేట

### సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 10న చలో సూర్యాపేటలో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోతున్నారని మరికొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని వారిని ఆదుకోవడానికి వెంటనే ప్రభుత్వం కమిటీని వేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యమకారులు ప్రతి ఒక్కరు బహిరంగ సభకు హాజరుకావాలని ఇదే ఆహ్వానంగా భావించాలని ఆయన అన్నారు.

# అయ్యప్ప మాలదారుల ఇరుముడి మహోత్సవం

### అయ్యప్ప ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్నేని



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుడు కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక



పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులు 41 రోజు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ మాలలు ధరించడం ఎంతో పుణ్య కార్యమన్నారు ఇరుముడితో శబరిమలై వెళ్లే మాలదారులకు అయ్యప్ప అనుగ్రహం ఆశీస్సులు ఉండాలని వారికి అన్ని విధాలుగా కలిసి రావాలని అన్నారు ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుర్రి గోపయ్య, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు వెంకటరెడ్డి జెసిబి, జై హనుమాన్ ఇండస్ట్రీస్ అధినేత బొలిశెట్టి రాము, దేవాలయ వైస్ చైర్మన్ చిత్తలూరు వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, మల్లు రోహిత్ రెడ్డి, సిరంశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన శ్రీనివాస్, బోడ శివలింగయ్య, అవిరే వెంకటేశ్వర్లు, శంకర్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మంగళ వారం రోజు హఫీజ్పేట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలతో నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వినాయక నగర్ లో ప్రారంభోత్సవానికి వై రవీంద్ర కుమార్ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , లీల ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# భీమా రంగంలో 100% ఎఫ్‌డీఐ దేశానికే ప్రమాదం

**భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా**

**ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు ధ్వజం**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు, సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు.సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రవాణా సమస్యలపై డిపో మేనేజర్ కు వినతి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** తూంకుంట డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

హకీంపేట్ డిపో మేనేజర్ సరిత కి వినతి పత్రాన్ని సమర్పించారు. తూంకుంట డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంతానికి నేరుగా బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం సరైన బస్సు సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు,ఉద్యోగులు,వృద్ధులు మరియు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. అలాగే మేన్ రోడ్ వద్ద బస్సులు ఆగకపోవడం వల్ల ప్రయాణికులు దూరం నడవాల్సి వస్తోందని, ఇది సౌకర్య పరంగా ఇబ్బందిగా మారిందని తెలిపారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆర్ అనిల్ కుమార్,చంద్ర శేఖర్,ఆర్ జావకి,శివ నాయక్,సిహెచ్ రవి,జి నాగమణి,చంద్రకళ,బంటు, అక్బర్,హేమలత,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొడుగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన వేముల సుధాకర్ మానవతా దృక్పదంతో 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల ఆనంద్, వేముల నాగరాజు మామిడి సురేష్, వేముల నర్సింగ్ ,వేముల ఎల్లయ్య, వేముల కృష్ణ, వేముల వెంకటేష్, బొడ్డు అనిల్, మంద విజయ్, వేముల వెంకటేష్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం

**రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి**

**విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ**

**అసిస్టెంట్ ఎం వి ఐ హర్షవర్ధన్ రెడ్డి**







**వలిగొండ /అక్షిత న్యూస్:** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళ వారం వలిగొండ పట్టణంలో పవిత్రాత్మ స్కూల్ నుండి సాయి గణేష్ ఫంక్షన్ హాల్ వరకు మెజీషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకుని ట్రస్మ ఆధ్వర్యంలో భారీ రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తో కలిసి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు హర్షవర్ధన్ రెడ్డి ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. ముఖ్య అంశాలు కొత్త నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వరక్ష వాహన దారులు తప్పనిస రిగా ముద్ర ఉన్న హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. 15 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు పడపడం చట్టరీత్యా నేరమని పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనల ప్రకారం ట్రాఫిక్ ఉల్లంఘనలకు వివరించారు. ముఖ్యంగా హిట్ అండ్ డ్రైవ్ కేసులలో కఠిన శిక్షలు ఇంచాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాణాలకు ముప్పు అని మద్యం మత్తులో వాహనం నడిపితే శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, సర్పంచ్ వెంకట పాపిరెడ్డి, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం, కొండూరు బాలరాజు, స్వామి రాజ్ ధనలక్ష్మి, మల్లం వెంకటేష్, మరగొని విష్ణు, ఉపాధ్యాయులు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా తాలిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు మహోత్సవం







**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం లో తాలిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు మహోత్సవ కార్యక్రమం జనవరి 4 న గంధము 5 న ఉర్సు పండగ ఘనంగా జరిగింది.హవేలీ రెస్టారెంట్ పక్కన దర్గా ప్రాంగణంలో ఈ యొక్క ఉత్సవాలు నిర్వహించారు.ముజావర్ షేక్ అక్బర్ వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క పండగ ప్రతి సంవత్సరం ఊరేగింపుతో భాజా భజంత్రీలతో గుర్రపు సవారితో 20 సంవత్సరాలు నుండి ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా తమకు తోచిన సహాయం ముజావర్ కి అందిస్తూ ఉన్నారు.ముజావర్ అక్బర్ స్వంత ఖర్చులు భరిస్తూ ఈ యొక్క కార్యక్రమం భారీ ఎత్తున చేస్తున్నారు.ఈ సందర్భంగా 2000 మందికి అన్న దానం చేశారు. ఖమ్మం జిల్లా లో పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి చేరుకొని తమ యొక్క మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రతి శుక్రవారం కూడా ఇక్కడికి కందుర్లు చేసుకోవడానికి చుట్టుపక్క జిల్లాల నుంచి భక్తులు వస్తున్నా రు.ఈ యొక్క ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ముజావర్ తరపున పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల సంఖ్యను తగ్గించాలి

**సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్. బండ్లపల్లి సర్పంచ్ వెంకన్న**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గ్రామ ప్రజలకు యువకులకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, సర్పంచ్ బర్ల వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 26,వేల రోడ్డు ప్రమాదాలు 8,ఎనిమిది వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల ద్వారా 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మాట్లాడినారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో రావడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు వాడాలని రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని సాంస్కృతిక సారథి కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జోగు సరళ , సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.